జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :143 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 08 శనివారం 2025




## టీటీడీని రద్దు చేయాలంటూ పిటిషన్..



టీటీడీని రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తిరుపతి తిరుపతి దేవస్థానం బోర్డును రద్దు చేయాలంటూ రామచంద్రయాదవ్ సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ విచారించింది. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించిన సుప్రీంకోర్టు.. పిటిషన్‌లోని అంశాలపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయలేమని తెలిపింది. అలాగే పిటిషన్ విచారించడానికి నిరాకరిస్తూ.. టీటీడీని రద్దు చేయాలనే పిటిషన్ కొట్టివేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డును రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. టీటీడీ బోర్డును రద్దు చేయాలంటూ రామచంద్ర యాదవ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. టీటీడీ బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై విచారణ సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరగాలని, బాధితులకు పరిహారం పెంచాలంటూ రామచంద్రయాదవ్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే టీటీడీ బోర్డును రద్దుచేయాలన్న ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రామచంద్ర యాదవ్ పిటిషన్ మీద విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. పిటిషన్‌లోని అంశాలపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయడం లేదన్న సుప్రీంకోర్టు.. పిటిషన్ విచారించడానికి నిరాకరించింది.

మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, టీటీడీ నిర్వహణ లోపం కారణంగానే తిరుపతి తొక్కిసలాట ఘటన జరిగిందని భారతీయ చైతన్య యువజన పార్టీ (బీసీవై) అధినేత రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు. అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు 50 వేల రూపాయలు చొప్పున పరిహారం కూడా ఇటీవల పంపిణీ చేశారు. గాయపడిన వారికి ఐదువేల రూపాయల చొప్పున అందించారు. ఘటనకు టీటీడీ బాధ్యత తీసుకోవాలని.. వెంటనే తన పదవులకు రాజీనామా చేయాలని రామచంద్రయాదవ్ అప్పట్లో డిమాండ్ చేశారు. ప్రస్తుత టీటీడీ బోర్డును రద్దు చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడును రామచంద్రయాదవ్ కోరారు. జనవరి 8వ తేదీ జరిగిన తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోయారు. 40 మంది వరకూ గాయపడ్డారు. ఈ ఘటనలో బాధితుల కు ప్రభుత్వం, టీటీడీ పరిహారం అందించాయి.

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు పరిహారం అందించింది. టీటీడీ సభ్యులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరిహారం డబ్బులు అందజేశారు. అలాగే వారి కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇచ్చేందుకు టీటీడీ అంగీకరించింది. అలాగే తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీ ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణ జరుపుతోంది.

# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



### ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

**అమరావతి:** రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

### జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు



**అమరావతి:** సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అనవ్యాంచుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

### హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు



**విశాఖపట్నం:** వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్ట్‌నర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ఎ÷-లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

# ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీ ఫిక్స్.



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ఎప్పటి నుంచి నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చింది. ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 28 లేదా మార్చి మూడో తేదీన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అయితే సమావేశాలను ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 24వ తేదీ ఉదయం ఏపీ శాసనసభ, శాసనమండలిని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. ఫిబ్రవరి 28వ తేదీ లేదా మార్చి 3వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి న వార్షిక బడ్జెను ఆ రెండు రోజుల్లో, ఏదో ఒక రోజు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మొత్తం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు తెలిసింది.

అయితే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే దానిపై మొదటి రోజున నిర్వహించే బీఏసీ సమావేశం తర్వాత ఓ క్లారిటీ రానుంది. అయితే సమావేశాలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మంత్రులకు ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తి స్థాయి బడ్జె ప్రవేశపెట్టనుంది.

మరోవైపు ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ.. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రాధానం సంతరించుకున్నాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహా.. ఏ ఎమ్మెల్యే అయినా సరే.. సెలవు కోసం అనుమతి తీసుకోకుండా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయవచ్చంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

ఎమ్మెల్యే ఎవరైనా సరే సరైన కారణంతో సెలవు కోసం దరఖాస్తు చేసుకోవాలని.. అలా దరఖాస్తు చేయకుండా 60 రోజులు శాసనసభకు రాకుంటే చట్టప్రకారం ఆ ఎమ్మెల్యేపై వేటు వేయవచ్చని రఘురామ అన్నారు. ఒకవేళ వైఎస్ జగన్ అలా రాకుంటే.. పులివెందులకు ఉపఎన్నిక వస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వస్తారా, రారా అనేది ఆసక్తికరంగా మారింది.

# విజయవాడ దుర్గమ్మకు కాసుల వర్షం..



విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. ఆలయంలోని మల్లికార్జున మండపం ఆరో అంతస్తులో లెక్కించగా.. నగదు రూపంలో రూ.2,28,81,128 ఆదాయం వచ్చింది. అలాగే బంగారం 328 గ్రాములు, వెండి 3 కిలోల 480 గ్రాములు, విదేశీ కరెన్సీ కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా ఆదాయం వచ్చింది. ఆలయంలో హుండీల లెక్కింపును ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు పర్యవేక్షించారు.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు భారీగా హుండీ ఆదాయం సమకూరింది. ఈ మేరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయలోని మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. రూ.2,28,81,128 ఆదాయం వచ్చిందని.. అలాగే 328 గ్రాముల బంగారం, 3.480 కిలోల వెండి వస్తువుల్ని భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారని ఆలోయ ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. విదేశీ కరెన్సీ విషయానికి వస్తే.. ఒమన్ బైసాలు 2000, అమెరికన్ డాలర్లు 158, యూఏఈ ధీర్హామ్స్ 130 కెనడా డాలర్లు 115, ఇంగ్లాండ్ పౌండ్లు 65, సింగపూర్ డాలర్లు 55, కువైట్ దీనార్లు 30, సౌదీ రియాల్స్ 5 భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించారు. ఇక ఆన్‌లైన్లో రూ.78,333 ఆదాయం వచ్చింది. దుర్గమ్మ ఆలయంలో కానుకల లెక్కింపును దేవాదాయ శాఖ కమిషనర్, ఈవో రామచంద్రమోహన్ పర్యవేక్షించారు. ఈ ఏడాది జనవరి 21 నుంచి ఈనెల 5వరకు 16 రోజులకు ఈ ఆదాయం సమకూరింది.

మరోవైపు విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఈవోని నియమించాలంటూ దేవాదాయశాఖ కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. దుర్గమ్మ ఆలయానికి పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిపాలనపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. కమిషనర్ తన నివేదికలో పేర్కొన్నారు. ఈ ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరగా.. సమర్థవంతమైన అధికారిని దుర్గగుడి ఈవోగా నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం.

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ వీఐపీ దర్శనాలు చేయించి ఉద్యోగుల సొంత అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేసిన విషయంలో ఐదుగురు ఉద్యోగులపై ఈవో రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు. ఇటీవల తనిఖీల్లో ఈ వీఐపీ దర్శనాల వ్యవహారం బయటకు వచ్చింది.. వీరిలో ఒకరిని ఈవో పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతర్గత విచారణ జరిపిన తర్వాత ఇద్దరు శాశ్వత ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. మరో ముగ్గురు ప్రైవేటు ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై మరింతగా దర్యాప్తు జరిపి ఇంకొంతమందిని తొలగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365–బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

**ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు : మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు**

హైదరాబాద్: గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు.ఇదిలా ఉంటే.. అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన చిత్రం 'తండేల్' నేడు విడుదల అయింది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరో నాగ చైతన్యను ఇప్పటి వరకు లవర్ బాయ్‌గానే చూసిన అక్కినేని అభిమానులకు తనలోని మరో యాంగిల్‌ను చూపించారు నాగ చైతన్య . పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య నటించి అందరిని మెప్పించారు. చందు మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది.

# కుంభమేళాలో మరో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ:**మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.

# మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

హైదరాబాద్: మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్–ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ–గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

# షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన

**పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు**



**హైదరాబాద్:** కల్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్‌ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

# మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు



**హైదరాబాద్:** విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు మస్తాన్ సాయిని కస్టడీకి కోరుతూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా

**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## వరుసగా రెండురోజులు స్కూళ్లకు సెలవులు

**హైదరాబాద్:** వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి. 4 ఆదివారాలతో పాటు శివరాత్రి పండుగ కూడా ఈ నెలలోనే వచ్చింది. వీటికి తోడు అదనంగా మరో రోజు కూడా సెలవు దొరకనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకుగానూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దృష్ట్యా పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, స్కూల్ టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు ప్రభుత్వాలు సెలవు ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఈ నెల 27న కూడా సెలవు మంజూరు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 26న శివరాత్రి పండుగ రావడంతో ఆ రోజు పబ్లిక్ హాలీడే ఇస్తారు. దీంతో ఈ నెలలో ఆదివారాలతో పాటు మరో రెండు రోజుల సెలవులు కలిపి మొత్తం ఆరో రోజుల పాటు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అవుతుంది. తెలంగాణతో పాటు ఏపీలో శివరాత్రి పర్వదినం తర్వాత రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మెదక్–నిజామాబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నిక జరగనుంది. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం స్థానాల్లోనూ ఎలక్షన్స్ నిర్వహిస్తారు.

## నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

# ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్ర్య సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ది అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ది ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝుళిఫిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ది చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ది చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి.

విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి నిప్పు

**అమరావతి:** వైసిసి నుంచి విజయసాయి నిష్క్రమణ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలంటూ జగన్ వ్యాఖ్యలు చేశారు. మరో 30 ఏళ్లు ఇక తమదే అధికారం అని నమ్మిస్తున్నారు. జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారనడానికి మరో నాలుగేళ్లు పడుతుంది. అప్పటికి పరిస్థితితులు ఎలా ఉంటాయన్నది చూడాలి. ఈ లోగా అవినీతి కేసులు వెంటాడుతాయి. కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కేసుల వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసినట్లుగా క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు. వైసిపిలో విజయసాయికన్నా ముందే రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్ఆర్‌సిపి బలహీనపడుతుందా?

ఎవరూ రాజీనామా చేసినా? పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు.2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అ అటు టిడిపి,

ఇటు వైఎస్ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు? వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది.

జాతీయ దినపత్రిక Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

## సంపాదకీయం

# ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్య్ర సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమేలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోతుంతది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్టాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అభివృద్ది ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కోరలు రూపిస్తున్నారు. ఇన్ని చర్చించడంలో విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశ పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అభివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయ దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి
తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌలిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి.
విపక్షాలు(ప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్య్రం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బలికి బలి కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇల్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్థితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

# వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని రైతులకు అత్యధికంగా లాభం చేకూర్చేందుకు ఉపయోగ పడేలా విద్య నేర్చుకోవాలని

**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ పరిధిలోగల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు.
వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ మొత్తం విద్యాలయం 110 ఎకరాల విస్తీర్ణం లో ఉందని ఇందులో వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉందని, పాలిటెక్నిక్ లో పదవ తరగతి తర్వాత ఇక్కడ 2సంవత్సరాల కోర్సు ని అందిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కలెక్టర్ కి తెలిపారు. తరగతి గదులు, లాబొరేటరీ గదులు అన్ని పరిశీలించారు.
పాలిటెక్నిక్ విద్యార్థులతో కాసేపు ప్రశ్నలు అడుగుతు, వారితో చర్చించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల యొక్క ముడి పదార్థాల అవసరాలను తీర్చడం, ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రబలమైన రంగమని ఎందుకంటే జనాభాలో అధిక శాతం మంది జీవనోపాధి కోసం వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ సేద్యం వ్యవస్థలు, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ ద్వారా నీటి నిర్వహణ సహా సమగ్ర నీటి నిర్వహణ కార్యకలాపాలు, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సహించడం, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుదల, ఫీల్డ్ స్థాయిలో శిక్షణలు మరియు ప్రదర్శనలు సమీకృత పోషక నిర్వహణ మరియు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులు స్వీకరించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించాలనే లక్ష్యంగా ఉండాలన్నారు.వ్యవసాయ ఉత్పత్తిలో స్థిరత్వాన్ని నిర్ధారించడం మరియు పెరుగుతున్న జనాభా యొక్క ఆహార అవసరాన్ని తీర్చడానికి బయో-కంట్రోల్ ఏజెంట్ల ఉత్పత్తి మరియు పంపిణీ లక్ష్యంగా రసాయన రసాయనాల నుండి పర్యావరణాన్ని కాపాడటంతోపాటు, సాగు ఖర్చు తగ్గించడం మరియు లాభాలను పెంపొందించడం ద్వారా రసాయనిక పురుగుమందుల మీద రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం. సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ యొక్క విశ్లేషణాత్మక నివేదిక ఆధారంగా రైతులకు సూచనలు చేయడం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా బదిలీ చేయడానికి అన్ని రైతులకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేశారన్నారు.ఈ రెండు సంవత్సరాల కోర్సులో ప్రతి అంశాన్ని క్షుప్తంగా నేర్చుకుని వ్యవసాయంలో ఒక నూతన ఒరవడులను సృష్టించి రైతులకు లాభం చేకూర్చేలా మీ విద్య కొనసాగాలని అలాగే సబ్జెక్ట్ నేర్చుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలని వ్యవసాయ కోర్సు అనేది మారుతున్న కాలంతో పాటు మన ఆలోచన విధానం కూడా ఎప్పుడు డెవలప్ చేసుకుంటు ఉండాలనీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలి... సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు

**తుగ్గలి: ఉదయం న్యూస్**




ప్రజలపై భారాలు మోపే విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రజలపై విద్యుత్ భారాలు వేయవద్దని,విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తుగ్గలి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,కార్మికులు,ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసారు.విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చిన్న,మధ్య తరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని,నివాస గృహాలకు మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు.వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారని,వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి,నేడు తెలుగుదేశం,జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగించడం గర్హనీయం అన్నారు.ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ట్రూ అప్ చార్జీల భారం వేస్తున్నారని మరోవైపు స్మార్ట్ మీటర్లు బిగిస్తూ
ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను వంచించటం తగదని అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు,ట్రూ అప్ చార్జీల అంశంపై వైసిపి దారిలోనే తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణిస్తున్నదని ఈ అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి స్మార్ట్ మీటర్లు ఆపాలని,ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో హమాలీస్ యూనియన్ నాయకులు ఈశ్వరప్ప మరియు గ్రామ ప్రజలు కృష్ణ,ముత్యాలయ్య, హనుమంతు,శీను,రంగప్ప రాజు, బొగ్గుల నగేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్

**తుగ్గలి:ఉదయం న్యూస్**



కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ను ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయం నందు కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆదోని పత్తికొండ డివిజన్ పరిధిలో కోసిగి,కౌతాళం, నందవరం ,హొలగుంద, ఆస్పరి,ఆలూరు, దేవనకొండ, హాలహర్వి,పెద్ద కడుబూరు మండలాల్లో కుల వివక్షత అధికంగా ఉందని,కుల వివక్షత అంటరానితనంతో దళితులే లక్ష్యంగా పెత్తందారి కులానికి చెందినవారు దాడులు చేస్తూన్నారని, దాడులకు గురై బాధింపబడిన దళిత బాధితులు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేయడానికి పోతే సత్వరమే ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ చట్టాన్ని నీరుగారిస్తూ దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని,దళితుల ఫిర్యాదులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టి అనంతరం బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ కు ఆయన తెలియజేశారు.అలాగే పై తెలిపిన మండలాలపై ఎస్పీ ప్రత్యేకంగా నిఘా ఉంచి దళితులపై దాడులు జరగకుండా నివారణ చేపట్టేందుకు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు పరిచి,గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం జరిపి దళితులకు చట్టాలపై అవగాహన కల్పించి స్వేచ్ఛ సమానత్వం కొరకు కృషి చెయ్యాలని ఎస్పీకు ఆయన తెలియజేశారు.స్పందించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ దళితులపై దాడులు చేస్తే ఉపేక్షించమని,చట్టపరంగా ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని, కుల వివక్షత,అంటరానితనం నిర్మూలనకు కృషి చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ,కర్నూల్ సిటీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాదిగ,కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ పరిధింపాడు మధు మనోహర్ మాదిగ,లింగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ అమ్మవారి 17వ వార్షికోత్సవం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 07 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి 17వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఐదు గంటలకు శ్రీ విగ్నేశ్వర పూజ, 6 గంటలకు అమ్మవారికి పాలాభిషేకం, 9:30 గంటలకు పుణ్య దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు దేవస్థాన ప్రాంగణము నందు గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో రాత్రి 8 గంటలకు భక్త సమాజం చే భజన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి యర్రంరెడ్డి అంజిరెడ్డి స్వామి తెలిపారు.

# తాజా మాజీ కౌన్సిలర్లపై సస్పెన్షన్ ఎత్తివేత.



**ఉదయం న్యూస్ వనపర్తి**

బి.ఆర్.ఎస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్స్ సమద్ మరియు శాంతిరమేష్ నాయక్ పైన ఉన్న సస్పెన్షన్ ను,నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు గతంలోనే ఎత్తివేయడం జరిగిందని పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు పార్టీ కార్యక్రమాలలో విస్తృతం గా పాల్గొంటూ పార్టీ కోసం పని చేస్తున్నారని రమేష్ గౌడ్ తెలిపారు.

# ఆగని హైడ్రా దూకుడు ఏకంగా ఎయిర్ పోర్టు దగ్గరే:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే: శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తు గడువు పొడిగింపు... ఎంపీడీవో విశ్వమోహన్

**తుగ్గలి:ఉదయం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ లోన్లకు సంబంధించి దరఖాస్తు గడువును ఫిబ్రవరి 7వ తేదీ నుండి 12 తేదీ వరకు పొడిగించిందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ లోన్ల కొరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుంటే, 12వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# అభివృద్ధికి బాటలు వేసింది నిరంజన్ రెడ్డి ,బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఏదుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వములో శేషిరెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,భారత్ కుమార్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సురేష్,రాజు,బుచ్చి రెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం చేయడంలో, ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డి ని అన్నారు. సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డి కి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,రాజు రెడ్డి మాజీ ఎం.పి.టి.సి,రమేష్ మాజీ సర్పంచ్,సునీల్ కుమార్ మాజీ సర్పంచ్,శేషయ్య మాజీ ఉపసర్పంచ్,జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంకో వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్:

## స్థానిక ఎన్నికలకు సమాయత్తం

## వేగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఇప్పటికే పోలింగ్ కేంద్రాలు బూత్ లు బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం కాగాతాజాగా ఎన్నికల నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ప్రారంభం అయ్యింది.మరోవైపు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని నియమించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది.పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయండి.. గ్రామ పంచాయితీలు, ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని ఎన్నికల సంఘం కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని ఒకటి లేదా రెండు దఫాల్లో ఎన్నికల నిర్వహణకు అవకాశం ఉందని తెలిపింది.11 వ తేదీన కలెక్టర్లతో సమావేశం:
ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 11న అన్ని జిల్లాల కలెక్టర్లుతో సమావేశం నిర్వహించనుంది.అప్పటి లోగా ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ చేసే పనిలో అధికారులు.

# రేవంత్ ఏకగ్రీవాల మాట!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే వరకూ రానివ్వకుండా ఏకగ్రీవాలు చేసుకోవాలని ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు రేవంత్ రెడ్డి చెబుతున్నారు. సీఎల్పీ మీటింగ్ లో అదే సందేశం ఇచ్చారు. ఇక నుంచి గ్రామాలకు వెళ్లి వాళ్లకు కావాల్సిన పనులు చేసి పెట్టాలన్నారు. రోడ్లు కావాలంటే రోడ్లు పథకాలు కావాలంటే పథకాలు మంజూరు చేస్తూ. స్థానిక ఎన్నికలకు ప్రిపేర్ కావాలన్నారు. గ్రామాల్లో చేయాల్సిన పనులకు సంబంధించి నిధులు కావాలంటే సంబంధిత మంత్రిని కలవాలని సలహా ఇచ్చారు.సీఎల్పీ మీటింగ్ తర్వాత ఎమ్మెల్యేలతో రేవంత్ విడివిడిగా మాట్లాడారు. అందరికీ ఆర్థిక పరంగా ఇబ్బందులు లేకుండా పనులు వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో మీ మీ నియోజకవర్గాల్లో అత్యధికం ఎలా ఎకగ్రీవం చేసుకోవాలో సలహాలు ఇచ్చారు. వచ్చే రెండు వారాల్లో మొదటగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిరవహించనున్నారు. తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. జడ్పీటీసీలు ఏకగ్రీవం అవడం కష్టమే అయినా ప్రయత్నించాలని. పంచాయతీలు అయితే సగం అయినా ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు.స్థానిక ఎన్నికల్లో గతంలో బీఆర్ఎస్ గెల్చినట్లుగా స్వీప్ చేయకపోతే సమస్యలు వస్తాయని భావిస్తున్నారు. అందుకే చిన్న నిర్లక్ష్యం కూడా వద్దని చెబుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలకు కాస్త గట్టిగానే రేవంత్ క్లాస్ తీసుకున్నారు. నిర్లక్ష్యంగా ఉంటున్నవారి పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలో ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తానని స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో మైనస్ లు కనిపిస్తే ఊరుకునేది లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది.

# ఏపీలో పాలక మంత్రులకు వారు పార్టీ వచ్చిన రోజు నుండి

**ప్రజలకు చేసిన పనులు వారీగా సీఎం చంద్రబాబు ర్యాంకులు డిప్యూటీ సీఎం పవన్ కు ఏ స్థానమంటేసీఎం కి ఏ స్థానం అంటేఒకటి.. ఒకటి.. ఒకటి.. రెండు మూడు.. నాలుగు..ఇవీ కాలేజీలు ప్రకటించే ర్యాంకులు కాదు:**

అమరావతి, ఉదయం న్యూస్




ఏపీ మినిస్టర్స్‌కి ఫైళ్ల క్లియరెన్స్‌లో వచ్చిన ర్యాంకులు ఇంతకు ఫస్ట్ ఎవరు?లాస్ట్ ఎవరు..?సీఎ డిప్యూటీ సీఎం ర్యాంకులేంటిఆ వివరాలు ఇలా ఉన్నాయి
అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ వరకూ మంత్రులు క్లియర్ చేసిన ఫైల్స్ ఆధారంగా ర్యాంకులిచ్చారు సీఎం చంద్రబాబు.
ఈ ర్యాంక్ లిస్ట్‌లో ఎన్ఎండీ ఫరూఖ్ ఫస్ట్ ప్లేస్‌లో నిలవగాలాస్ట్ ప్లేస్‌లో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.సీఎం చంద్రబాబు సిక్స్త్ ప్లేస్:డిప్యూటీ సీఎం పవన్ టెన్త్ ప్లేస్‌లో ఉన్నారు.ఫైళ్ల క్లియరెన్స్‌లో సెకండ్ ప్లేస్‌లో నిలిచారు మంత్రి కందుల దుర్గేష్. 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ నాలుగో ప్లేస్‌లో నాదెండ్ల మనోహర్, 5వ స్థానంలో డోలా బాలవీరాంజనేయస్వామి, 6వ స్థానంలో సీఎం చంద్రబాబు ఉన్నారు.
ఇక ఏడు సత్యకుమార్, 8 నారా లోకేష్, 9 బీసీ జనార్దన్ రెడ్డి, 10వ ప్లేస్‌లో పవన్ కళ్యాణ్ నిలిచారు.
11వ స్థానంలో సవిత, 12 కొల్లు రవీంద్ర, 13 గొట్టిపాటి రవికుమార్, 14 నారాయణ, 15వస్థానంలో
టీజీ భరత్ ఉన్నారు. ఆనం రామనారాయణరెడ్డికి 16, అచ్చెన్నాయుడు 17, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో నిలిచారు. మొత్తంగా ఫైళ్ల క్లియరెన్స్‌పై ర్యాంకులిచ్చిన చంద్రబాబు.. వేగంగా ఫైళ్లు క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు.

# భారీగా 44.38 కోట్ల రూపాయల నిధులు మంజూరు!!

**హుస్నాబాద్ నియోజకవర్గంలో బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణానికి**

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Panchayat Raj & Rural Development Department – Maintenance of Rural Roads – BT Renewals to badly damaged roads which required renewal in the State – Administrative Sanction – Accorded – Orders – Issued.

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (ROADS) DEPARTMENT

G.O.Rt.No.59 Dated:24.01.2025.
Read the following:-

From the ENC, PR, Hyderabad, Lr.No.AE/DEE/PRED/MRR Proposals/2024-25, Dt: 30.12.2024.

*****

ORDER:

Government after careful examination of the proposal in the reference read above, hereby accord administrative sanction for the no. of (910) BT Renewals with an estimated cost for an amount of Rs.128866.07 Lakhs (Rupees Twelve Hundred Eighty Eight Crores Sixty Six Lakhs and Seven Thousand only) under MRR grant for the financial year 2024-25. The Constituency wise work list appended as Annexures (1- 92) to this G.O.

2. The amount sanctioned in para (1) above shall be met from the following Head of Account:

"MJH- 3054 - Roads & Bridges,
SMJH 04 - District & Other roads,
MH- 196 - Assistance to Zilla Parishads,
GH- 00 - Not applicable,
SH- (12) - Assistance to PRIs for Maintenance of Rural Roads,
DH- 270 - Minor works,
SDH- 272 - Maintenance."


3. The Engineer-in-Chief, Panchayat Raj/The Superintendent Engineers/District Panchayat Raj Engineers concerned shall verify that the works are sanctioned in para (1) above are not already sanctioned/ grounded/semi finished under any other grants. Any discrepancy noticed should be brought to the notice of the Government immediately. The above instructions shall be followed scrupulously. If such works as sanctioned in this GO are already grounded etc., they shall be deemed to have been cancelled automatically and the same shall be informed to the Government immediately for taking further necessary action. The works shall be tendered/ grounded only, if the amount now sanctioned is sufficient to complete it in full shape. Any deviation from the above instructions will be dealt with severely. The works shall be taken-up as per the rules in force.

4. The Engineer-in-Chief, Panchayat Raj, Hyderabad shall take necessary action in the matter.

భారీగా నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలునిధులు మంజూరు చేసిన పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి లో దూసుకుపోతుంది. నియోజకవర్గంలో ఎక్కడ కూడా మట్టి రోడ్డు ఉండకూడదని మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పంతో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణాలకు భారీగా నిధులు మంజూరు చేశారు.జీవో నెంబర్ 71/ఎస్డీఫ్/బీటీ రోడ్డు నిర్మాణాలకు అక్కన్నపేట మండలానికి -435 లక్షలు, భిమదేవరపల్లి మండలానికి -600 లక్షలు,కోహెడ మండలానికి -195 లక్షలు, సైదాపూర్ మండలానికి 270 లక్షలు మంజూరు చేశారు. ఆయా మండలాల్లోని వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి 15 కోట్లు విడుదల చేస్తూ జనవరి 27 న ఉత్తర్వులు వెలువడ్డాయి.
జీవో నెంబర్ 78/crr గ్రాంట్స్ ద్వారా 11.49 కోట్లు సీసీ రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణానికి మంజూరు అయయ్యి. ఇందులో సైదాపూర్ మండలానికి -200 లక్షలు, చిగురు మామిడి మండలానికి -180 లక్షలు ,హుస్నాబాద్ మండలానికి -105 లక్షలు, అక్కన్నపేట మండలానికి- 209 లక్షలు, ఎల్కతుర్తి మండలానికి -140 లక్షలు ,భిమదేవరపల్లి మండలానికి -140 లక్షలు మంజూరు చేశారు మొత్తం 11.49 కోట్లు విడుదల చేస్తూ గత నెల 28 న జీవో విడుదల చేశారు. దీని ద్వారా ఆయా మండలాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ ల నిర్మాణానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.జీవో 59 %mrr /బీట్ రెన్వెల్ రోడ్స్ కోసం 17.89 కోట్లు విడుదల చేస్తూ గత నెల 24 న ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో వి. సైదాపూర్ మండలం -520 లక్షలు , హుస్నాబాద్ మండలానికి 162.50 లక్షలు , కోహెడ మండలానికి 196.90 లక్షలు, అక్కన్నపేట మండలానికి 910.50 లక్షలు మంజూరు చేశారు. దీని ద్వారా ఆయా మండలాల్లో బీటీ రోడ్ల రిన్వెల్ చేయనున్నారు.
నియోజకవర్గంలో భారీగా రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి 44. 38 కోట్లు విడుదల కావడంతో నియోజవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ శాసన సభ్యుడిగా అయినా తరువాత నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు లభించేలా అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారు.
నిధులు మంజూరు చేసిన రోడ్లు భవనాలు మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

# సచివాలయంలో మరో నకిలీ ఉద్యోగి హల్చల్:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




నకిలీ ఐడెంటిటీ కార్డులతో సచివాలయంలోకి ఎంట్రీ ఫేక్ ఉద్యోగిని పట్టుకున్న సెక్రటేరియట్ సిబ్బంది.తహసీల్దార్ పేరిట సచివాలయం లోకి వచ్చిన కొంపెల్లి అంజయ్య అనే వ్యక్తితహసీల్దార్ అనే స్టిక్కర్ వాహనంలో గత కొద్ది రోజులుగా సచివాలయం లోకి వస్తున్న అంజయ్య అనుమానంతో అంజయ్య ను ప్రశ్నించగా నకిలీ ఉద్యోగి అని గుర్తింపు.ఫేక్ ఉద్యోగిపై కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు.

# బీహార్ ని తలపిస్తున్న వరంగల్..?

వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్



దొంగతనాలు చైన్స్ స్నాచింగ్ లే కాకుండా దారి దోపిడి కేసులు కూడా నమోదు అవుతున్న పరిస్థితుల్లో వరంగల్.ఫైనాన్స్ కంపెనీల ప్రోత్సాహంతో పలు కన్సల్టెన్సీ ల ముసుగులో దోపిడీలకు పాల్పడుతున్న దుండగులు.
రాత్రి లేబర్ కాలనీ నుండి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే 80 ఫీట్ల రోడ్డు లో, లారీ డ్రైవర్ పై పదిమంది యువకులు లారీపై ఫైనాన్స్ పెండింగ్ లో ఉందంటూ దారి దోపిడీకి యత్నం.డ్రైవర్ వద్ద ఉన్న డబ్బులను లాక్కొని లారీని సైతం ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసిన దుండగులుఅడ్డుకోవడానికి ప్రయత్నించిన లారీ డ్రైవర్ ను లారీలో నుంచి తోసేయడంతో లారీ చక్రాల క్రింద కింద పడిపోయిన డ్రైవర్ కాలు.డ్రైవర్ ప్రాణాలు దక్కినప్పటికీ తీవ్రగాయాలు..నుజ్జునుజ్జు అయిన కాలు,గమనించిన స్థానికులు అడ్డుకోవడంతో పరారైన దుండగులుఏనుమాముల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

# రేణిగుంట పూర్వ డిప్యూటీ తహశీల్దార్ నకి(లీ)లలు...

**జగనన్న పట్టాలు మంజూరు పేరుతో లక్షలు వసూళ్లు**

**నకిలీ పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం**

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**డీటీతో పాటు మరో ముగ్గురు పై చీటింగ్ కేసు నమోదు**

**పరారీలో డీటీ, రెవెన్యూ సిబ్బంది**

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా



పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న లే ఔట్లలో ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ లేఔట్ల పుణ్యమా అంటూ కొందరు అక్రమార్కులు అందిన కాడికి దోచుకున్నారు. ప్రధానంగా తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాల్లో బైపాస్ రోడ్లకు ఆనుకుని జగనన్న లేఔట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఇదే అదనుగా భావించిన పలువురు రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు పేరుతో లక్షల రూపాయలు పోగేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. తాజాగా రేణిగుంట తహశీల్ధార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన డిప్యూటీ తహశీల్ధార్ ప్రేమ్ కుమార్ లీలలు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. 2022లో తిరుపతి జీవకొనకు చెందిన బుజ్జమ్మ, చెంచయ్య, అహ్మద్, మల్లిషా వలి అనే నలుగురికి
రేణిగుంట మండలంలోని కుర్రకాల్వ ప్రాంతంలో జగనన్న ఇంటి పట్టాలు ఇప్పిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. వారి వద్ద నుండి ఒక్కో ఇంటి పట్టా కోసం ఒక లక్షా 80 వేలు రూపాయలు చొప్పున మొత్తం 7లక్షల 20వేలు రూపాయలను రెండు విడతలుగా తీసుకుని %జు= 019476 , జు= 0194558 , జు= 0194550, జు=% 0194536 నెంబర్లతో పట్టాలు మంజూరు చేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో వారికి ఎలాంటి స్థలాలు చూపలేదు. దీంతో ఈయనకు సహాయంగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ శశికళ, వీఆర్వో తనిష్కా, సుబ్రహ్మణ్యం అనే బ్రోకర్ ను పలుమార్లు కలిసి నిలదీసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు తహశీల్ధార్ కార్యాలయంలో విచారించగా ఆ పట్టాలు బోగస్ గా తేలడంతో తాము మోసపోయామని తెలిసి వారి పై చర్యలు తీసుకోవాలని రేణిగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా డీటీ ప్రేమ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ శశికళ, వీఆర్వో తనిష్కా, బ్రోకర్ సుబ్రహ్మణ్యం లపై ఐపీసీ 468, 471, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే అప్పటి నుంచి వారు పరారీలో ఉన్నారు. కాగా డీటీ బాధితులు ఇంకా చాలామంది ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం

**వలస కూలీలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్**



నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 07 :

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన పేదలు పొట్టకూటి కోసం ఉదయాన్నే నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు మిరపకాయలు కోయటానికి ఆటోలో వెళుతూ ఉండగా కనపర్తి దగ్గరకు వెళ్ళేసరికి అతివేగంగా వస్తున్న ఒక లారీ ఆటోని క్రాస్ చేస్తూ జరిగిన ప్రమాదంలో 18 మంది పేద వలస కూలీలు ప్రమాదానికి గురి అయ్యారు. తదుపరి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తీసుకురాగా ఒకరికి ఇబ్బందికరంగా ఉందని కొంతమందికి కాళ్లు చేతులు విరగటాన్ని చెప్పిన వైద్యులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన విషయాలపై జాన్ పాల్ పరిశీలించారు. అనంతరం జాన్ పాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వలస కూలీలను అరికట్టడానికి ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం నీరు గారి పోవటం, ఆపదకు పేదలకు ఉపయోగపడకటం వలన, వలస కూలీలుగా చుట్టుపక్కల ప్రాంతాలకు పొట్టకూటికోసం ప్రతిరోజు ఉదయాన్నే వందలాదిమంది పేదలు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని జాన్ పాల్ అన్నారు. అలాగే ప్రతిరోజు హైవేలలో యాక్సిడెంట్లు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని, ప్రభుత్వం వలస కూలీలలో అరికట్టటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇటువంటి ప్రమాదాల వలన కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను
ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ప్రభుత్వాన్ని చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు వుస్తేల జయరావు, కొండా ప్రకాష్ తదితరులు వున్నారు.

# పేదల ఇంటి స్థలాల్లో డాన్ ఆకృత్యాలు

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లేడీ డాన్ ఆకృత్యాలు ఇటీవల మరింత పెరిగిపోయాయి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ సర్టిఫికెట్లు తయారు చేయించి అసలు హక్కుదారుల పై జులూమ్ చేస్తున్నారు అధికార పార్టీ అండతో డాన్ ఇటీవల మరింత రెచ్చిపోతున్నారు బద్వేల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆ డాన్ ఎవరు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. బద్వేలు పట్టణంలోని పలు సర్వే నెంబర్లలో ఈ డాన్నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ పత్రాలు తయారు చేయించి హక్కుదారులపై ప్రతాపం చూపుతున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు బాగా తెలుసు ముఖ్యంగా బద్వేల్ పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలో నకిలీ అనుబంధ పత్రం నకిలీ అనుబంధ పత్రాలు పుట్టించారు ఈ ప్రాంతంలో మూడు సెంట్లు 30 లక్షల రూపాయలు పైగా విలువ చేస్తుంది విలువైన ఇంటి స్థలాలపై నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేస్తున్నారు ఇదంతా లేడీ డాన్ ఘనత అని చెప్పాలి ముఖ్యంగా కొన్ని సంవత్సరాల క్రితం పదవి విరమణ చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పేరుతో వీటిని పుట్టించడం విశేషం. చనిపోయిన తాసిల్దార్ పేరుతో నకిలీ అనుబంధాలు తయారు చేశారు బద్వేలు మండల తాసిల్దార్ పది సంవత్సరాల క్రితమే పదవి విరమణ చేశారు ఆ తాసిల్దార్ సంతకంతో నకిలీ అనుబంధ పత్రము వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు రావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుందిఇలాంటి నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు ఎన్నో ఉన్నాయి ఇందుకు ప్రధాన కారణం డాన్ అని తెలుస్తుంది సంబంధిత అధికారులు నిజాయితీగా ఆ డాన్ పై చర్యలు తీసుకొని హక్కుదారులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

**నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలతో హల్చల్పదవి విరమణ (రిటైర్డ్ ) చేసిన తహసిల్దార్ పేరుతో నకిలీ వాస్తవ సర్టిఫికెట్ అలాగే అనుబంధ పత్రంఇది ఎలా సాధ్యం ఇలాంటివి ఇంకా ఎన్నో పుట్టించిన డాన్బద్వేలు మున్సిపాలిటీ పలు సర్వే నెంబర్లలో భారీ నకిలీ అనుబంధ పత్రాలు ఇంటి స్థలాలు పట్టాలు నకిలీ వాస్తవ పత్రాలు అనేక ఇబ్బందులు పడుతున్న హక్కుదారులు ఇవి రెవెన్యూ మున్సిపల్ అధికారులకు కనిపించవా ? వినిపించవా ?**

# మహిళల, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట. జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి ఐఏఎస్

ఉదయం న్యూస్ వనపర్తి



మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్ ఐపీఎస్భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ అన్నారు. వనపర్తి పిబ్రవరి-06: అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: 06-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధితులుగా హాజరైన జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి ఐఏఎస్ జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంజిత్ గంగ్వార్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రాన్ని తేది: 06.02.2024, నాడు ప్రారంభించడం జరిగిందన్నారు.భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన (prevention of child sexual abuse) కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 12 మంది బాధిత మహిళలకు 87,500/-

రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ గార్లు భరోసా బాధితులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్, సంజిత్ గగ్వార్, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, సుధారాణి, వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్, శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, రాంబాబు, భరోసా సిబ్బంది, భరోసా బాధితులు, షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి.

ఉదయం న్యూస్ వనపర్తి.

పట్టణములో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ ఆహ్వానం మేరకు అస్కాని సుభద్రమ్మ శ్రీనివాసులు కుమారుడు ఉదయ్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. స్వర్గీయ మొల్గరి.బాలస్వామి రిపోర్టర్ కుమారుడు సంతోష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పుల్లయగారి.రామేశ్వరమ్మ ఊసే నయ్య పాతపల్లి కుమార్తె అంజలి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్,స్టార్.రహీమ్,గోవిందు నాయుడు,పెద్దముక్కల.రవి తదితరులు ఉన్నారు.

## దూడల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఏపీ ఎల్ డి ఏ డిడి రాజశేఖర్:: ఆదోని డిడి రమణయ్య

కౌతాళం ఉదయం న్యూస్::






దూడల పెంపకంలో తగు జాగ్రతలు తీసుకుంటే దూడలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటాయని ఏ పి ఎల్ డి ఏ రాజశేఖర్ మరియు ఆదోని డిడి రమణయ్య పేర్కొన్నారు. శుక్రవారం బాపురం గ్రామంలో ఏర్పటు చేసిన దూడల ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ . దూడలకు నట్టల నివారణ మరియు వ్యాక్సిన్లు వేయించాలని మూడు నెలలకు ఒకసారి డి వార్మింగ్ తాగించాలని కోరారు. పశు పోషణ ఆహార సమతుల్యంగా ఉండాలని సంపూర్ణ ఆహారాన్ని అందించాలని పోషకాలు గల ఆహారాన్ని అందించాలని సూచనలు అందించారు. పశువులలో ఈతకు కనీసం నాలుగు నుంచి ఐదు నెలలు మధ్య ఉండాలని సూచనలు ఇచ్చారు. ఎదకు వచ్చిన పశువులను 24 గంటల లోపల ఎద సూదులు వేయించాలని సూచించారు. అనంతరం పుట్టిన దూడలను ర్యాలీగా నిర్వహించారు. అనంతరం రైతులకు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు జగదీష్. మహేశ్వరి మరియు టిడిపి నాయకులు మోహన్ రెడ్డి. వెంకటరెడ్డి మరియు సబార్డినేట్ మొహమ్మద్ ఏ హెచ్ ఏ సైపుల్. గోపాల్ మిత్ర రహీం భాషా పశుమిత్ర అజయ్ రాజకుమార్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజా ఎన్నికల నామినేషన్

పిడుగురాళ్ల నుండి భారీగా తరలి వెళ్లిన కూటమి నాయకులు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 07



కృష్ణ,గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జిపి రెడ్డి గ్రూప్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ యాజమాన్యం పిడుగురాళ్ల స్కాలర్స్ డైరెక్టర్స్ జి,శ్రీనివాసరెడ్డి ఎం,జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి,బలపరిచిన అభ్యర్థి మాజీ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఆలపాటి రాజా కి సంఘీభావం తెలియజేస్తూ పిడుగురాళ్ల జిపి రెడ్డి స్కాలర్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో 20 కారులతో ర్యాలీగా నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాసిం, బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ సైదా, రాష్ట్ర టీడీపీ కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు, 6వ వార్డు ఇంచార్జి బిజ్జిలి వెంకట్రావు,12వ వార్డు ఇంచార్జి మొగిలి ఏడుకొండలరావు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ, 20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్ కుమార్, 5వ వార్డు ఐటీడీపి కోఆర్డినేటర్ చాట్ల సునీల్, గంగయ్య, దూదేకుల ఖాసీం, స్కాలర్స్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, పట్టభద్రులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు జండాలు ఊపి నామినేషన్ కి ర్యాలీగా వెళ్తున్న కార్లను ప్రారంభించారు.

# 2.O జగన్మోహన్ రెడ్డికి లాస్ట్ వర్షన్ కాబోతోంది

బద్వేలు ఉదయం ప్రతినిధి









**ప్రజలు ఇక ఆయన్ని నమ్మే ప్రసక్తే లేదు**

**టీడీపీ కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలకు ఒక భరోసా**

**కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరు**

**నలుగురు ఉండే కుటుంబానికి లక్షల చదరపు అడుగుల ప్యాలెస్ లు ఎందుకో తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న జగన్ రెడ్డి మా సంగతి చూస్తానంటే నవ్వొస్తోంది**

**16 నెలలు జైల్లో తోడున్న ఏ2 విజయసాయిరెడ్డే వదిలేస్తే ఇక జగన్ రెడ్డిని నమ్మేదెవరు జగన్ 2.Oపై బద్వేలు తెలుగుదేశం పార్టీ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి బి నందగోపాల్ రెడ్డి గుర్రంపాటి వెంగళరెడ్డి బిజీ వేముల రామచంద్ర రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి ఇక నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల సంగతి చూస్తాడంట జగన్ 2.%ా% కాస్తా '.5'గా మారిపోతుందేమో...ఇది వైసీపీ లాస్ట్ వర్షన్ కాబోతోంది వ్యవస్థలన్నింటిని నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉంది మైనింగ్ శాఖతో పాటు కీలక వ్యవస్థలన్నీ జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కాళ్ల కింద నలిగిపోయాయి ప్రతి అంశంలోనూ దోపిడీ చేసి ప్యాలెస్ ల మీద ప్యాలెస్లు కట్టుకున్నాడు జగన్ రెడ్డి కాళ్ల కింద నలిగిపోయి రాష్ట్రం నాశనమైపోయింది ఇప్పుడు 2.O పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు.జగన్మోహన్ రెడ్డిని ఇక ఎవరూ నమ్మే ప్రసక్తి లేదు టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజలకు ఒక భరోసా లభించిందిలక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారు జగన్ రెడ్డి పాలనలో జరిగిన అరాచకాన్ని చూసి ఇంకా కొందరు ఇన్వెస్టర్లు భయపడే పరిస్థితి ఉందినా జీవితంలో నాపై ఒక్క క్రిమినల్ కేసు కూడా లేదు..ప్రజా సమస్యలపై వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఎదుర్కొన్నా ఏనాడు కేసులు పెట్టే ప్రయత్నం చేయలేదు మొన్న వైసీపీ పాలనలో చంద్రబాబు నాయుడు నుంచి సామాన్య కార్యకర్తల వరకు అందరిపై కేసులు పెట్టి జైళ్లకు పంపించారు కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ మారుపేరు ఎన్టీఆర్ ట్రస్ట్, సంక్షేమ నిధి, ప్రమాద బీమా పథకం ద్వారా ఎందరో కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు..వారి బిడ్డలను చదివిస్తున్నారు బసవతారకం కేన్సర్ ఆస్పత్రి ద్వారా పేదలకు వైద్యం అందిస్తున్నారు చంద్రబాబు నాయుడు సీఎం కాగానే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారువైసీపీ కార్యకర్తల గురించి జగన్మోహన్ రెడ్డి ఏ రోజైనా పట్టించుకున్న పాపాన పోయాడా మా లోకేష్ బాబు కార్యకర్తల సంక్షేమం గురించి కొత్తకొత్త ఆలోచనలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్యాలెస్ లు కట్టించుకుంటున్నాడు

డబ్బు, ఆస్తుల మీద అంత మోజు ఎందుకో...బెంగళూరు యల్లహంకలో 29 ఎకరాల్లో ప్యాలెస్, హైదరాబాద్ లో లోటస్ పాండ్, కడప, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లిలోనూ విలాసవంతమైన ప్యాలెస్ లు నలుగురు ఉండే కుటుంబానికి ఎన్ని లక్షల చదరపు అడుగుల ప్యాలెస్ లు కావాలోచివరకు తల్లి, చెల్లిని కూడా దూరం చేసుకున్న జగన్ రెడ్డి మా సంగతి చూస్తాననడం హాస్యాస్పదంముందు ఆయన సంగతి ఆయన చూసుకోవాలి..వైసీపీ కనుమరుగు కాకుండా చూసుకోవాలని హితవు పలుకుతున్నాం జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రం ఏ గతి పాలైందో ప్రజలు చూశారు..ఈ రోజు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎలా ప్రగతిపథంలో నడుస్తుందో చూస్తున్నారు వైసీపీ మొత్తం ఖాళీ అయిపోతోంది..కీలకమైన రాజ్యసభ సభ్యులందరూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు జగన్మోహన్ రెడ్డితో కలిసి 16 నెలలు జైలు జీవితం గడిపిన ఏ2 విజయసాయిరెడ్డే వదిలేస్తే..ఇక ఆయన్ని నమ్మేదెవరు 2.%ా% పేరుతో కథలు చెప్పడం, బెదిరించడాలు మానుకోమని జగన్మోహన్ రెడ్డికి హితవు పలుకుతున్నాంసీఎంగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఒక క్యాలెండర్ విడుదల చేశాడు జనవరిలో ఇసుక దోపిడీ, ఫిబ్రవరిలో లిక్కర్ పాలిటిక్స్, మార్చిలో వందల కోట్లు దండుకునే పథకాలు, ఏప్రిల్ చంద్రన్న బీమాను ఆపడం, మేలో ఇండస్ట్రీస్ ను తరిమేయడం, జూన్ లో ఉద్యోగులకు వేధింపులు, జూలైలో అన్న క్యాంటీన్ల మూత, ఆగస్టులో పోలవరం క్లోజ్, సెప్టెంబరులో ప్రభుత్వ ఆస్తుల తనఖా, అక్టోబర్ లో జల్సా పథకాలు, నవంబరులో సొంత తల్లి, చెల్లికి వేధింపులు, డిసెంబరులో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడంఇవి రాష్ట్రంలో జనవరి నుంచి డిసెంబర్ వరకు జగన్ రెడ్డి చేసిన ఘన కార్యాలు ఎన్ని వేల కోట్లు సంపాదించినా జగన్మోహన్ రెడ్డికి తృప్తి లేదు అని సూర్యనారాయణ రెడ్డి నందగోపాల్ రెడ్డి వెంగళరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి మరోసారి బుద్ధి చెప్తారని వారు అన్నారు

## తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోంది: కేటీఆర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ కాంగ్రెస్ ఇచ్చిన 420 అబద్ధపు హామీల పాపానికి ఇప్పట వరకు 420 మంది రైతులు బలయ్యారని కేటీఆర్ ఆరోపించారు. అసమర్థులు అధికార పీఠమెక్కి అన్నదాతలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించక పోవడం వల్లే ఈ అనర్థాలు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరు పెడుతోంది ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చి అన్నదాతల ఆత్మహత్యలను ఆపండి అని ట్వీట్ చేశారు.

# వైయస్ జగన్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

జగ్గంపేట ఫిబ్రవరి 7 ఉదయం న్యూస్



జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు చిరస్థాయిలో నిలిచిపోయాయి

వైసీపీ పార్టీకి కార్యకర్తలే బలం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

ఏలేశ్వరం రాష్ట్రంలో వైఎస్ జగన్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ గెలిపిస్తామని ప్రజల్లో వస్తున్న ఆదరణ తో వైసీపీ పార్టీకి పూర్వవైభవం వస్తుందని జగన్ ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు. ఏలేశ్వరంలో జేవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీర్థయాత్ర బస్సులను గిరిబాబు జెండా ఊపి ప్రారంభించారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఇటువంటి తీర్దయాత్రలు కు ప్రజలు అందరు సహకారంతో ప్రతి ఏటా బస్ లు ఏర్పాటు చేసి యాత్రికులను తీసుకువెళుతున్న జేవీఆర్ ట్రస్ట్ ను అభినందించారు. ఏలేశ్వరంలో ముద్రగడగిరి బాబును వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి పార్టీ విధివిధానాలపై చర్చించారు.

## సార్ కు సదింపులు సమర్పించాల్సిందే..?
## రైతులు రక్తం తాగుతున్న అధికారి:

అనంతపురం జిల్లా, ఉదయం న్యూస్




శింగనమల నియోజకవర్గంరైతుల రక్తం తాగుతున్న ప్రభుత్వ అధికారి

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద టీఏ గా పనిచేస్తున్న నారాయణస్వామి.శింగనమల నియోజకవర్గం శోధనపల్లి పంచాయితీ గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకం ఒక్క ఎస్సీ నియోజకవర్గంలో గోకులం షెడ్ లంచం ఇస్తే బిల్లు పెడతా అంటున్న టీ ఏ నారాయణస్వామి.15 సంవత్సరాల నుండి టెక్నికల్ హెుదలో కొనసాగుతున్న నారాయణస్వామిశింగనమల మండలం లో దాదాపు నాలుగు పంచాయితీలో పనిచేసిన టెక్నికల్ నారాయణస్వామి.ఇతనిపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులు, ప్రజలు ఎన్నిసార్లు అతనిపైన ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన పిడి తో సంబంధాలు ఉన్నాయి ఆరోపణలతో తిరిగి ఆదే వృత్తిలో నారాయణస్వామి.ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న తిరిగి శింగనమల చేరుతున్న పరిస్థితి ఆశ్చర్య పోతున్న ప్రభుత్వ అధికారులు ప్రజలు.

# బద్వేల్ పట్టణంలో గ్రంధాలయము కొరకు ప్రభుత్వ భవనము మంజూరు చేయండి -ఆవాజ్ కమిటీ డిమాండ్



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ టౌన్ ఆవాజ్ కమిటీ కార్యాలయం నందు రాష్ట్ర ఆవాజ్ కమిటీ సహాయ కార్యదర్శి పి, యస్దాని భాష ,ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి, చాంద్ భాషా మాట్లాడుతూ

బద్వేల్ పట్టణంలో దాదాపు 60 సంవత్సరాలుగా గ్రంథాలయము బాడుగ ఇంళ్లలో నడపబడుచున్నదని అధికారులు గానీ ప్రజాపతి నిధులు గాని ప్రజా ప్రతినిధులు గాని స్పందించకపోవడం చాలా దారుణమని పేర్కొన్నారు.. బద్వేల్ పట్టణంలో వందలాది ఎకరాలు భూ కబ్జాకు గురవుతున్నప్పటికీ పట్టించుకోని అధికారులు కేవలం మూడు సెంట్లు స్థలము గ్రంథాలయానికి భవనానికి మంజూరు చేయకపోవడం ఏమిటనే ప్రశ్నించారు.. గ్రంథాలయాలు వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలని...

అలాగే ప్రతినిత్యం ఎంతోమంది విద్యార్థులు పాఠకులు సందర్శిస్తారని వాపోయారు... ఇప్పటికైనాను ప్రజాప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి బద్వేల్ పట్టణంలో గ్రంథాలయానికి భవనం కొరకు స్థలము మరియు నిధులు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ..అలా చేయని పక్షంలో అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని అన్నారు

మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయానికి వెనక భాగం వైపు అనేక ప్రభుత్వ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని అందులో ఒక భవనము బద్వేల్ గ్రంథాలయానికి అధికారులు కేటాయించాలని డిమాండ్ చేశారు పాఠకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని రాపోయారు అలాకానిపక్షంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలోబద్వేల్ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్ఎ సత్తార్. ఆవాజ్ నాయకులు కేబి రసూల్ .అబ్దుల్లా.మునీర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులు నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్న ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు పై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆర్పీ ఎస్ ఎఫ్, ఆర్యు ఎస్ ఎఫ్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ప్రగతి కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని ఎమ్మిగనూర్ డిప్యూటీ తాసిల్దార్ గారికి ఆర్ యు ఎస్ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది,ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మినూరు పట్టణంలో ఉన్న ప్రగతి కోచింగ్ సెంటర్ లో డీఎస్సీ కోచింగ్ పేరిట నిరుద్యోగుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తూ లక్షల కూడ కట్టుకుం టున్నాడని, కోచింగ్ సెంటర్లో మొదట జాయిన్ అయ్యే సమయంలో కేవలం ఆరు నెలలు కోచింగ్ మాత్రమే అని చెప్పి ఇప్పుడు పది నెలలు కావస్తున్న కోచింగ్ నిర్వహిస్తున్నారని నిరుద్యోగుల నుంచి ఇప్పటివరకు వేలాలనుంచి లక్షల వరకు దోచుకున్నాడని తెలిపారు. ప్రతి ఆదివారం టెస్టుల పేరిట నిరుద్యోగ నుంచి 3,000 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాడని దీనిపై ప్రశ్నించిన నిరుద్యోగులను టెస్టుల రాయకుండా అడ్డుపడుతున్నారు మరియు అన్ని ఫీజులు కడుతున్న కూడా ఆ కోచింగ్ సెంటర్లో ఎటువంటి మౌలిక వసతులు లేవని కొన్ని వందల మంది నిరుద్యోగులు ను రేకులు షెడ్లో క్రింద ఇరుకు గదిలో కూర్చుబెడ్తున్నారు అని అన్నారు. ఇంత జరుగుతున్న విద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా నిరుద్యోగలా నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నా ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఈ సమస్య మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు షైక్ష వలి, పవన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు పిడుగురాళ్ల కోర్టులో జాతీయ లోక్ అదాలత్

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 07**



: ఫిబ్రవరి 7 : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు 8న శనివారం అనగా నేడు మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలకు నిర్వహిస్తున్నట్లుగా గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్, పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఇన్చార్జి చైర్మన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ ప్రకటనలో తెలిపారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ఫ్రీ లిటిగేషన్ తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. తద్వారా కక్షిదారులు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. 8న (నేడు) శనివారం పిడుగురాళ్ల సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాల జరుగును కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా కోరడమైనది.

# హొసూరులో ఉత్సవాల సందడి



వీభద్రేశ్వరుడి రథాన్ని లాగుతున్న భక్తులు

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస**



హొసూరులో వెలసిన వీరభద్రేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఈ నెల 3 నుంచి ప్రారంభం అయ్యాయి. సోమవారం స్వామి రథానికి కలశస్థాప నతో గ్రామ పెద్దలు, నిర్వా హకులు ఉత్సవాలకు అంకు రార్పణ చేశారు. బ్రహ్మో త్సవాలు వారం రోజుల అనంతరం 9వ తేదీ వసంతోత్సవంతో ముగిసాయని నిర్వాహకులు తెలి పారు. భద్రకాళీ వీరభద్రేశ్వ రస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. వీరభద్రేశ్వరుడి బ్రహ్మోత్సవాలు రథోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు రథోత్సవం ముందు పూజలు, హోమాలు నిర్వహించారరు. భక్తులు పెద్దఎత్తున రథోత్సవానికి పూలహారాలు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం వేలాదిమంది భక్తుల మధ్య రథోత్సవాన్ని ముందుకు లాగారు. రథోత్సవాన్ని పెద్ద సంఖ్యలో కర్ణాటక, ఆంధ్ర దగ్గర ప్రాంతాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై స్వామి వారరికే మొక్కులు తీర్చుకొన్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మొర్జంపాడు లో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ వేడుకలు

రెండు తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులు

**మాచవరం, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 07**

శుక్రవారం దేవస్థాన ప్రాంగణం లో ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణం తిలకిం చారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో వేలాది మందికి మాహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేం దుకు భక్తులు తెల్లవారుజాము నుండే పెద్ద సంఖ్యలో హాజర య్యారు.ఇప్పటికే గ్రామంలో బొమ్మల కొలువులు,రంగుల రాట్నాలు,చెరుకు గడలతో తిరుణాల వాతావరణ సంచ రించుకుంది. శుక్రవారం రాత్రికి సాంఘిక నాటకం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాచవరం ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.



# శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఆలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం అందజేత వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబ్నగర్ జిల్లాలో ఇంత పెద్ద శ్రీకృష్ణ ఆలయం లేదని ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శ్రీకృష్ణ కమిటీ సభ్యులందరినీ ఆయన అభినందనలు తెలియజేశారుఈ నెల 13, 14, 15 తేదీల్లో నూతన ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయగలరని కోరిన ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే 2 లక్షల రూపాయల నగదును విరాళంగా అందజేశారుకార్యక్రమంలో ప్రవీణ్ అయ్యవెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చీర్ల శేఖర్ , మణిగిల్ల తిరుపతి రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారుబి



# ధవళేశ్వరం తరహాలో రోడ్డు కమ్ రైలు బ్రిడ్జ్..

బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కలిసి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తూ.. కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరి, ధర్మేంద్ర ప్రధాన్‌లను కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ముఖ్యంగా.. జనగామ నుంచి మొదలై సిరిసిల్ల వరకు వేస్తున్న నేషనల్ హైవే 368బీని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కేంద్ర మంత్రిని కేటీఆర్ కోరారు. అలా అయితే టెంపుల్ టూరిజంతో పాటు కనెక్టివిటీ కూడా పెరుగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బీఆర్ఎర్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి.. కేంద్ర మంత్రులను కలిశారు కేటీఆర్. ఈ క్రమంలో.. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయిన కేటీఆర్ బృందం.. తెలంగాణలో జాతీయ రహదారి విస్తరణపై కీలక విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే 368బీ జనగామ నుంచి మొదలై కోరుట్ల వరకు వేసే అవకాశం ఉన్నప్పటికి సిరిసిల్ల వరకే ఆగిపోతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ఇదే నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు.

అయితే.. ఈ నేషనల్ హైవేను కోరుట్ల వరకు పొడగించినట్టయితే.. మార్గ మధ్యలో ఉన్న వేములవాడలోని రాజేశ్వరస్వామి దేవస్థానం, జగిత్యాలలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి ఆలయాలు కూడా ఉన్నాయని ఫలితంగా టెంపుల్ టూరిజంను ప్రమోట్ చేసినట్టవుతుంది, కనెక్టివిటీ కూడా పెరుగుతుందని గడ్కరీకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. నేషనల్ హైవే 368బీని మధ్య మానేరు (రాజరాజేశ్వర ప్రాజెక్టు) మీదుగా.. ధవళేశ్వరంలో ఉన్నట్టుగా రోడ్డు కం రైల్ బ్రిడ్జ్ కట్టాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించినట్టయితే.. అక్కడ నేషనల్ హైవే 63 వస్తుందని.. దానికి అనుసంధానం చేయొచ్చని కేటీఆర్ తెలిపారు.

మరోవైపు.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా కేటీఆర్ బృందం కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని తెలిపారు. తన అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారని కేటీఆర్ విమర్శించారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పినట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం... ఎలక్ట్రికల్ ఏఈ మహేశ్వర్ రెడ్డి

**తుగ్గలి:ఉదయం న్యూస్**



రెండవ శనివారం రోజున విద్యుత్ మరమ్మత్తుల పనుల నిమిత్తం తుగ్గలి మండల పరిధిలోని గల విద్యుత్ సబ్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తుగ్గలి మండల ఎలక్ట్రికల్ ఏఈ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజున తెలియజేశారు.విద్యుత్ అంతరాయం అనంతరం రోజు పాటీ విద్యుత్ సరఫరాను రైతులకు అందిస్తామని ఆయన తెలియజేశారు.కావున ప్రజలు మరియు రైతులు దీనిని గమనించాలని ఆయన తెలియజేశారు.



# మోడల్ స్కూల్ విద్యార్థులకు పతకాల వెల్లువ

తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్ విద్యార్థులు ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే చాంఫియన్ షిప్ లో గోల్డ్ మెడల్స్ ను సాధించారు.జాహ్నవి 6వ తరగతి,హర్షవర్ధిని 6వ తరగతి, 8వ తరగతి తేజశ్రీ మెడల్స్ ను సాధించడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ వారిని అభినందించారు.

# పాత పన్ను విధానం రద్దు..



కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టి ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దు చేస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దుపై కీలక అప్డేట్ ఇచ్చారు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇంతకీ ఆమె ఏం చెప్పారంటే.

కొత్త పన్ను విధానంలోకి ఇప్పటికే 70 శాతానికిపైగా ట్యాక్స్ పేయర్లు మారిపోయినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంపైనే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు. ఈ కొత్త విధానాన్ని ఆకర్షమీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం కొనసాగుతోంది. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక అప్డేట్ ఇచ్చారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని కుండ బద్దలు కొట్టేశారు. ఇండియా టుడే బిజినెస్ టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ ఈ మేరకు పాత పన్ను విధానం రద్దుపై స్పష్టత ఇచ్చారు.'ట్యాక్స్ పేయర్లందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదని సమాధానం ఇచ్చారు. ట్యాక్స్ ఫైలింగ్ ప్రక్రియ సరళంగా ఉండాలనే ఉద్దేశంతోనే కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. అలాగే కొత్తగా తీసుకురానున్న ఆదాయపు పన్ను చట్టం గురించి మాట్లాడారు. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో మార్పులు, చేర్పులతో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కొత్త పన్ను చట్టం బిల్లును ప్రవేశపెడతామని, ఆ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు.. వస్తు సేవల పన్ను శ్లాబుల కుదింపు, రేట్ల తగ్గింపు ఓ కొలిక్కి వచ్చిందన్నారు నిర్మలా సీతారామన్. దీనిపై త్వరలోనే జీఎస్టీ మండలి ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం 5, 12,18,28 శాతం చొప్పున మొత్తం 4 శ్లాబులు అమలవుతున్నాయని గుర్తు చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, రేట్ల సరళీకరణకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తయినట్లు చెప్పారు. జీఎస్టీ మండలిలో త్వరలోనే ఈ అంశంపై నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను వ్యక్తిగతంగా రేట్లతో పాటు శ్లాబుల సంఖ్య కూడా తగ్గించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులకు ఊరట కల్పించారన్న ప్రచారాన్ని కొట్టి పారేశారు ఆర్థిక మంత్రి. మూల ధన వ్యయం తగ్గలేదని రూ.11.21 లక్షల కోట్లు పెరిగిందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో దీని వాటా 4.3 శాతంగా ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.




## విపణి

# 'క్రెడిట్ కార్డ్' కొత్త రూల్స్..

దిగ్గజ బ్యాంక్ ప్రకటన.. కొత్త ఛార్జీలు, కండీషన్లు

క్రెడిట్ కార్డు యూజర్లకు బిగ్ అలర్ట్. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. క్రెడిట్ కార్డు రూల్స్ మార్చినట్లు తెలిపింది. కొత్త వడ్డీ రేట్లు, కండీషన్లు, ఫీచర్లు ఫిబ్రవరి 20వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డు వినియోగదారులకు బిగ్ షాకిచ్చింది దిగ్గజ ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 20, 2025 నుంచే అమలులోకి వస్తాయని తెలిపింది. కొత్త మార్పుల్లో యాన్యువల్ పర్సెంటేజ్ రేట్ లో మార్పు, ఫ్యూయల్ ఫీ, సర్‌చార్జీ మాఫీ, స్టేట్మెంట్, పేమెంట్ డ్యూ డేట్, ఎడ్యుకేషన్ ఫీ పేమెంట్స్, రైల్వే లాంజ్ యాక్సెస్, యాడ్ ఆన్ కార్డ్ ఫీ, కార్డ్ రీప్లేస్‌మెంట్ ఫీ వంటి కీలక అంశాలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు బిల్లులు పూర్తిగా చెల్లించలేక కనీస పేమెంట్ చేసినప్పుడు ఏపీఆర్ అనేది కీలకంగా మారుతుంది. ఏపీఆర్ రేటు ప్రకారం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. అందుకే క్రెడిట్ కార్డు యూజర్లు ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.స్టేట్‌మెంట్, పేమెంట్ డ్యూ డేట్..ఫస్ట్ మిలీనియా, ఫస్ట్ వెల్త్, ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన స్టేట్మెంట్ డేట్ అనేది ప్రతి నెలా 20వ తేదీగా ఉంటుందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. అయితే, పేమెంట్ డ్యూ డేట్ మాత్రం 15 రోజులుగానే ఉంటుందని స్పష్టం చేసింది.థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్‌తో ఎడ్యుకేషన్ ఫీ చెల్లింపులు..క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఎడ్యుకేషన్ ఫీజ్ చెల్లించినట్లయితే 1 శాతం ఫీ పడుతుంది. కనీస ఫీ రూ.249గా ఉంటుంది.

అలాగే స్కూల్, కాలేజీలోని పీఓఎస్ మెషీన్ల ద్వారా పేమెంట్స్ చేస్తే ఎలాంటి ఫీ ఉండదు.ఫ్యూయల్ ఫీ, సర్‌ఛార్జీ మాఫీ..ఒక స్టేట్మెంట్ సైకిల్‌లో ఫ్యూయల్ చెల్లింపులు రూ.30 వేలు దాటినట్లయితే 1 శాతం ఫీ కట్టాల్సి వస్తుంది. గరిష్ఠంగా రూ.300 వరకు సర్‌ఛార్జీ మాఫీ వస్తుంది.

# పెన్నీ స్టాక్ అదుర్స్..

ఐదేళ్లలోనే లక్షకు రూ. 4 కోట్లు వచ్చాయ్.. అద్భుతం చేసిన షేరు ...




భారత స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్తున్నాయి. మెక్సికో, కెనడా ప్రొడక్ట్స్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై వెనక్కి తగ్గారు. 30 రోజుల పాటు సుంకాల అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మార్కెట్లలో మళ్లీ కొనుగోళ్ల జోష్ నెలకొంది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఏకంగా 1300 పాయింట్లకుపైగా పెరిగింది. ఇక ఒక స్టాక్ ఇన్వెస్టర్లకు అద్భుత లాభాలు అందిస్తోంది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి సెషన్లో భారీగా పడిపోగా.. ఇవాళ మాత్రం దూసుకెళ్తున్నాయి. తొలుత అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో ఉత్పత్తులపై 25 శాతం, చైనాపై 10 శాతం దిగుమతి సుంకాల విధింపు ప్రకటించగా.. ట్రేడ్ వార్ భయాలతో అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అయ్యాయి. అయితే తాజాగా మెక్సికో, కెనడా వంటి దేశాలు సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. తాత్కాలికంగా ఈ సుంకాల విధింపును నెల రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. చైనా ప్రతిస్పందించని నేపథ్యంలో.. ట్రంప్ సుంకాల్ని ఆ దేశానికి అమలు చేశారు.అయితే ఇలా ట్రంప్ సుంకాల విధింపుపై వెనక్కి తగ్గగా స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల కళ కనిపిస్తోంది. వార్త రాస్తున్న సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1400 పాయింట్లకుపైగా పెరగ్గా 78,550 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 380 పాయింట్ల లాభంతో 23,700 మార్కుపైన ఉంది.ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించిన ఒక స్టాక్ గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఇదే రాజ్ రేయాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. 1993లో స్థాపించిన ఈ కంపెనీ సిల్వస్సాలో ఉంది. పాలిస్టర్ చిప్స్ తయారీ, ట్రేడింగ్‌లో ఉంది. ఈ కంపెనీ ప్రొడక్ట్ లిస్టులో ట్రైలోబాల్, కొట్లక్, ఫైర్ రెటర్డెంట్, ఆక్టా లోబల్ యార్న్స్ వంటివి ఉన్నాయి. ఇక తన ఉత్పత్తుల్ని పలు దేశాలకు ఎగుమతి చేస్తుంది. ఇందులో బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఈజిప్ట్, పెరూ, స్పెయిన్, సిరియా, థాయిలాండ్, వియత్నాం వంటివి ఉన్నాయి.ఇక ఈ స్టాక్ మాత్రం ఇన్వెస్టర్లకు గత కొంత కాలంగా అద్భుతమైన రిటర్న్స్ అందిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ స్టాక్ ధర %చీూజు% లో

రూ. 20.03 వద్ద ఉండగా.. ఐదేళ్లలో ఇన్వెస్టర్లకు ఏకంగా 39,960 శాతం

పెరిగింది. అంటే ఈ క్రమంలోనే స్టాక్ ధర రూ. 0.05 నుంచి ప్రస్తుత స్థాయికి పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 4 కోట్లు చేయడం విశేషం.దీంతో ఇందులో పెట్టుబడి పెట్టిన వారికి కాసుల పంట పండిందని చెప్పొచ్చు.

---

## జాతీయం అంతర్జాతీయం



# అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

**భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం**

న్యూమార్క్:జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు.

అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం

ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**



**హైదరాబాద్:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు

ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్‌ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

# అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతు న్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయీంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువతొ అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం




ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజీవ్రాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్**

**మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు**



వాషింగ్టన్: అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా

ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# ఇంకా కాలి గాయం తగ్గలేదే





రష్మిక, విజయ్ దేవరకొండ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని, పీకల్లోతు ప్రేమలో ఉన్నారని రూమర్లు వస్తూనే ఉంటాయి. ఈ రూమర్లకు బలం చేకూర్చేలా ఇద్దరూ కలిసి వెకేషన్లకు వెళ్తుండటం, ఒకరు వేసుకున్న టీ షర్టుని ఇంకోకొరు వేసుకోవడం, ఒకరు ధరించిన టోపీ, కళ్లద్దాల్ని మరొకరు ధరిస్తూ కనిపించడం వంటి వాటితో ఈ రూమర్లకు బలం చేకూర్చినట్టుగా అవుతుంది. తాజాగా మరోసారి నెట్టింట్లో ఈ ఇద్దరూ కలిసి కనిపించారు.

విజయ్ దేవరకొండ, రష్మిక రిలేషన్ షిప్ గురించి, డేటింగ్ వ్యవహారం గురించి సోషల్ మీడియాలో నిత్యం మాట్లాడుకుంటూనే ఉంటారన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తమ స్టేటస్‌ను కన్ఫామ్ చేయడం లేదు గానీ.. నేరుగా పెళ్లి ప్రకటన ఇస్తారని అంతా అనుకుంటున్నారు. ఈ ఏడాదే వీరిద్దరికీ పెళ్లి అవుతుందని కూడా అంటున్నారు. ఇక అన్‌స్టాపబుల్ షోలో బాలయ్య, నాగవంశీ ముచ్చట్లతో వీరిద్దరి రిలేషన్ మీద మరోసారి చర్చలు జరిగాయి. రష్మిక పెళ్లి టాపిక్‌ను బాలయ్య తీయడంతో నెట్టింట్లో మరోసారి రచ్చగా మారింది.

ఇక ప్రస్తుతం రష్మిక కాలి గాయంతో ఇంటికే పరిమితమైందని అంతా అనుకున్నారు. కానీ విజయ్‌తో పాటుగా జిమ్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. విజయ్, రష్మికలు జిమ్ నుంచి బయటకు వస్తున్న వీడియో ఒకటి నెట్టింట్లో వైరల్ అవుతోంది. వీల్ చైర్‌లో రష్మిక కనిపిస్తోంది. డాక్టర్లు రెస్ట్ తీసుకోవాలని చెప్పినా కూడా ఇలా బయటకు వస్తున్నట్టుగా కనిపిస్తోంది. రష్మిక ప్రస్తుతం ఛావా ప్రమోషన్స్‌లోనూ ఇలానే వీల్ చైర్ మీదే సందడి చేస్తోంది.

ప్రస్తుతం రష్మిక, విజయ్ జిమ్ నుంచి బయటకు వస్తున్న వీడియో అయితే కనిపిస్తోంది. నెట్టింట్లో ఈ వీడియో బాగానే కనిపిస్తోంది. ఇక వీరిద్దరూ అధికారికంగా ప్రకటించడమే తరువాయి అన్నట్టుగా మారింది. ఈ ఏడాదిలో పెళ్లి పీటలెక్కుతారని అంతా ఫిక్స్ అయ్యారు. మరి ఈ రౌడీ హీరో తన రౌడీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెబుతాడో లేదో చూడాలి. ఇప్పటికి అయితే విజయ్ తన సినిమాని ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు. గౌతమ్ తిన్ననూరితో విజయ్ చేస్తున్న 12 టైటిల్ టీజర్, గ్లింప్స్ రెడీగా ఉందన్న సంగతి తెలిసిందే. ఇక అనిరుధ్ వర్క్ ఫినిష్ చేస్తే త్వరలోనే టైటిల్‌తో పాటు ఓ టీజరో, గ్లింప్సో ప్రకటిస్తారని అంటున్నారు. ఇక రాహుల్ సంకృత్యాన్ సినిమాలో విజయ్ సరసన రష్మిక నటిస్తుందనే వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆమె విలనా?




సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను వంటి వర్కింగ్ టైటిల్స్ తో పిలుచుకుంటున్నారు. అధికారికంగా ప్రకటించకుండానే జక్కన్న సైలెంట్ గా పనులు కానిచ్చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో నటించే నటీనటుల గురించి అనేక రూమర్స్ ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా హీరోయిన్, విలన్ పాత్రలకు సంబంధించి అనేక వార్తలు వినిపిస్తున్నాయి.

మహేశ్ బాబు, రాజమౌళి సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా జోనస్ హీరోయిన్ గా నటించనుందని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. మేకర్స్ ఈ విషయాన్ని అఫిషియల్ గా అనౌన్స్ చేయకపోయినా, ఇటీవల ప్రియాంక హైదరాబాద్ కు రావడంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. ఆ తర్వాత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో ఆమె దిగిన ఫోటో బయటకు రాగానే హీరోయిన్ లాక్ అయిపోయిందనే నిర్ణయానికి వచ్చేసారు. అయితే ఇంతలోనే ప్రియాంక ఈ సినిమాలో హీరోయిన్ కాదని, విలన్ అనే ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

మూవీలో ప్రియాంక చోప్రా నెగెటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్ర పోషించనుందని అంటున్నారు. లేడీ విలన్ గా ఓ పవర్ ఫుల్ రోల్ లో బాలీవుడ్ బ్యూటీ కనిపించనుందని టాక్ నడుస్తోంది. దీంతో ఎప్పటిలాగే హీరోయిన్ గా ఓ హాలీవుడ్ బ్యూటీని ప్రచారం మళ్ళీ ఊపందుకుంది. రాజమౌళి సినిమాలో నెగిటివ్ క్యారెక్టర్స్ కూడా ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఒకవేళ నిజంగానే ఇప్పుడు ప్రియాంక విలన్ రోల్ చేసినా, అందులో కచ్చితంగా ఏదో స్పెషాలిటీ ఉంటుందని భావించవచ్చు.

# తండేల్‌కు టికెట్ రేట్లు పెంచిన ప్రభుత్వం..



తండేల్ సినిమాకు తెలంగాణలో టికెట్ రేట్లను పెంచలేదు. ఇక ఏపీలో మాత్రం సింగిల్ స్క్రీన్‌లో 50, మల్టీప్లెక్సుల్లో 75 పెంచుకునే అవకాశం ఇచ్చింది. దీంతో ఏపీ ప్రభుత్వానికి గీతా ఆర్ట్స్, బన్నీ వాస్ థాంక్స్ చెప్పారు. నాగ చైతన్య మాత్రం ఇంకా దీనిపై స్పందించలేదు. ఈ సినిమాకి కూడా టికెట్ రేట్లు పెంచుతారా? అని కొంత మంది నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు. హీరో ఇంకా ఎందుకు స్పందించలేదు? అని కామెంట్లు పెడుతున్నారు. తండేల్ సినిమా ఫిబ్రవరి 7న రాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ పీక్స్‌కు చేరుకున్నాయి. మీడియాలో వరుస ఇంటర్వ్యూలతో తండేల్ టీం సందడి చేస్తోంది. ఇక ఇప్పటికే నైజాం ఏరియాలో బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం అయితే ఇకపై ఏ సినిమాకీ అదనపు షోలు, టికెట్ రేట్ల పెంపు ఇవ్వదన్న సంగతి తెలిసిందే. ఈ మేరకు హైకోర్టు ఆర్డర్స్ కూడా ఉన్నాయి. దీంతో ఇక్కడ తండేల్ సినిమాకు ఎలాంటి హైక్స్ రాలేదు. ఇక ఏపీలో టికెట్ రేట్ల పెంపు కోసం టీం ప్రయత్నం చేసింది.

బన్నీ వాస్, గీతా ఆర్ట్స్ ఈ మేరకు గట్టిగానే ప్రయత్నాలు చేసినట్టుగా ఉంది. దీంతో ఏపీ ప్రభుత్వం నుంచి సానుకూలంగా స్పందన లభించింది. సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్సుల్లో రూ. 75 పెంచుకునే వీలు కల్పించింది. ఈ రేట్లు కూడా ఓ వారం రోజుల పాటే ఉండాలని ఏపీ ప్రభుత్వం చెప్పింది. ఈ మేరకు రేట్లు పెంచిన ప్రభుత్వానికి గీతా ఆర్ట్స్, బన్నీ వాస్ థాంక్స్ చెప్పారు. ఇక ఈ టికెట్ రేట్ల పెంపు మీద సోషల్ మీడియాలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

తండేల్ సినిమాకి టికెట్ రేట్లు పెంచాల్సిన అవసరం ఏం వచ్చింది? అదేమైనా వందల కోట్ల బడ్జెట్ పెట్టి తీసిందా? ప్రతీ సినిమాకు ఇలా టికెట్ రేట్లు పెంచుకుంటూ పోతే.. సామాన్యుడు అసలు థియేటర్ వైపు చూస్తాడా? అంటూ కామెంట్లు చేస్తున్నారు. అసలే ఇప్పుడు జనాలు ఎక్కువగా థియేటర్లకు రావడం లేదంటే ఇలా ప్రతీ చిత్రానికి టికెట్ రేట్లు పెంచుకుంటూ పోతే ఎలా అని కొందరు అంటున్నారు. హీరో నాగ చైతన్య ఇంకా స్పందించలేదు.. ప్రభుత్వానికి థాంక్స్ చెప్పలేదు కదా అని ట్వీట్లు పెడుతున్నారు. అయితే మరి కాసేపట్లో నాగ చైతన్య కూడా ట్వీట్ చేసేలా ఉన్నాడనిపిస్తోంది. ఇప్పటికే తండేల్ మీద మంచి హైప్ ఏర్పడిన సంగతి తెలిసిందే. సాయి పల్లవి మ్యాజిక్, దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ ఈ మూవీకి కలిసి వచ్చేలానే ఉంది. ఈ మూవీతో నాగ చైతన్యకు వంద కోట్ల బొమ్మ పడేలానే ఉందని అంతా అనుకుంటున్నారు.

# తల్లిని ఎత్తుకున్న శ్రీలీల..





శ్రీలీల చేతిలో ప్రస్తుతం చాలానే ప్రాజెక్టులు ఉన్నాయి. ఇటీవల పుష్ప 2 సినిమాలో కిస్సిక్ సాంగ్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ కిక్కిచ్చింది ఈ బ్యూటీ. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసిన శ్రీలీల ఇందులో అల్లు అర్జున్ పక్కన డ్యాన్స్ ఇరగదీసింది. పుష్ప 2 తర్వాత రవితేజతో మాస్ జాతర అనే సినిమా చేస్తుంది శ్రీలీల. ఇక తాజాగా తన తల్లి పుట్టిన రోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

హీరోయిన్ శ్రీలీల ప్రస్తుతం పుష్ప 2 సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తుంది. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసిన శ్రీలీలకి సూపర్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పుష్ప 2లో ఆమె చేసిన కిస్సిక్ సాంగ్ అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అయింది. థియేటర్లలో ఈ పాట మోత మోగిపోయింది. ఇక ప్రస్తుతం మళ్లీ హీరోయిన్ రోల్స్ చేస్తూ బిజీ అయిపోయింది శ్రీలీల. నితిన్‌తో రాబిన్‌హుడ్, రవితేజతో మాస్ జాతర, శివకార్తికేయన్‌తో పరాశక్తి చిత్రాల్లో నటిస్తుంది శ్రీలీల.

తాజాగా తన తల్లి స్వర్ణలత పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ పార్టీ ఇచ్చింది శ్రీలీల. తన తల్లితో కేక్ కట్ చేయించి సెలబ్రేట్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే తన తల్లి కేక్ కట్ చేసే ముందు ఆమెని పైకి ఎత్తుకొని తెగ ఆనందపడిపోయింది శ్రీలీల. కానీ తన కూతురు అలా ఎత్తుకునే సరికి స్వర్ణలత కాస్త షాకయ్యారు. ఇక ఆమెని కిందకి దించేసి చూశావా నా బలం అంటూ శ్రీలీల అనడం చాలా క్యూట్‌గా ఉంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు శ్రీలీలకి చాలా బలం ఉందయ్యో అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక తన తల్లి పుట్టినరోజు సందర్భంగా నిన్న ఓ స్పెషల్ పోస్ట్ పెట్టింది శ్రీలీల. తన తల్లితో తీసుకున్న ఫొటోలని షేర్ చేస్తూ నీ కడుపున పుట్టడం నిజంగా నా అదృష్ట అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. శ్రీలీల తల్లి స్వర్ణలత డాక్టర్ అన్న విషయం తెలిసిందే. గైనకాలజిస్ట్‌గా ఆమె ఎంతో కాలం పని చేశారు. ఇక శ్రీలీల కూడా ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతుంది. అటు చదువు ఇటు కెరీర్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తుంది ఈ బ్యూటీ. అమెరికాలో స్థిరపడ్డ తెలుగు కుటుంబంలో పుట్టింది శ్రీలీల.

# ఎన్టీఆర్ పేరుతో ఫిఫా వరల్డ్ కప్ పోస్టర్..



సినిమాతో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కు గ్లోబల్ స్టార్ డమ్ వచ్చింది. ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఆయన పోషించిన కొమురం భీమ్ పాత్రకు అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. ఓటీటీలోకి వచ్చిన తర్వాత సినిమా వెస్ట్రన్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించడం.. 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డ్ సాధించడంతో పలు అంతర్జాతీయ వేదికల మీద తారక్ పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇప్పుడు ఏకంగా తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఎన్టీఆర్ గురించి ప్రస్తావించడం నెట్టింట వైరల్ గా మారింది.

దిగ్గజ ఫుట్ బాల్ ఆటగాళ్లు నెయ్‌మార్, కర్లిటోస్ టేవెజ్, క్రిస్టియానో రొనాల్డో ఈరోజు ఫిబ్రవరి 5న తమ బర్త్ డేని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫిఫా వరల్డ్ కప్ తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా ముగ్గురికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసింది. అయితే ఏదో మామూలుగా విషెష్ చెప్పి సరిపెట్టకుండా, ఓ స్పెషల్ పోస్టర్ ను డిజైన్ చేసారు. పుట్టినరోజు అయినప్పుడు మూడ్ ఇలా ఉంటుందంటూ.. ముగ్గురూ మూవీలోని ఐకానిక్ 'నాటు నాటు' హుక్ స్టెప్ వేస్తున్నట్లుగా స్కెచ్ ఆర్ట్‌ను రూపొందించారు. అంతేకాదు ముగ్గురి పేర్లలోని మొదటి అక్షరాలను హైలైట్ చేస్తూ.. అనే వచ్చేలా వారి ఇమేజెస్ ను జోడించారు.

పేరుతో నాటు నాటు స్టెప్పులతో ఫిఫా ప్రపంచ కప్ డిజైన్ చేసిన ఈ పోస్టర్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఇది క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పటికే ఈ పోస్టుకి పైగా లైక్స్ వచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీకి 50 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. అందుకే లక్షల కొలదీ లైక్స్, కామెంట్స్ వస్తున్నాయి. ఇక ఈ పోస్టుపై జూనియర్ ఎన్టీఆర్ కూడా స్పందించారు. "హాహా.. హ్యాపీ బర్త్ డే నెయ్‌మార్, టేవెజ్, రొనాల్డో" అని కామెంట్ పెట్టారు. ఇదే క్రమంలో 'ఆర్ఆర్ఆర్' మూవీ టీమ్ స్పందిస్తూ.. మూడు హార్ట్ సింబల్స్‌ను పోస్ట్ చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన గేమ్ ఫుట్‌బాల్. ఎంతో ప్రఖ్యాతి గాంచిన మేజర్ ఫుట్‌బాల్ టోర్నీ అయిన ఫిఫా వరల్డ్ కప్ తమ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో ఇలా పేరుతో పోస్ట్ పెట్టడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ కు గ్లోబల్ వైడ్ గా గుర్తింపు వచ్చిందని చెప్పడానికి ఇదే నిదర్శనమని.. నిజమైన గ్లోబల్ స్టార్ అని ప్రూవ్ అయిందని కామెంట్స్ చేస్తున్నారు. ఫిఫా పోస్ట్, తారక్ కామెంట్ ను స్క్రీన్ షాట్ తీసి సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. ఎన్టీఆర్ సినిమాల విషయానికొస్తే.. చివరగా 'దేవర 1' మూవీతో అభిమానులను అలరించారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ చేయబడిన తర్వాత ఓటీటీలోనూ విశేష ఆదరణ దక్కింది. గత పన్నెండు వారాలుగా టాప్ ట్రెండింగ్ లిస్టులో ఉంటోంది.

# నిర్మాతకి బండ్ల గణేష్ కౌంటర్





పవన్ కళ్యాణ్, మహేష్ బాబు లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేశారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. అయితే కొంతకాలంగా ఆయన ఎలాంటి సినిమాలూ చేయడం లేదు. కానీ తాజాగా ఓ ప్రెస్ మీట్ నిర్వహించి పవన్, మహేష్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కొమురం పులి, ఖలేజా సినిమాలు నిర్మించడం వల్ల తనకి రూ.100 కోట్ల నష్టం వచ్చిదంటూ రమేష్ చెప్పుకొచ్చారు. ఇక ఈ కామెంట్లపై పవన్ కళ్యాణ్ భక్తుడు, నిర్మాత బండ్ల గణేష్ కౌంటర్ ఇచ్చారు. సినీ ఇండస్ట్రీలో హిట్స్ కంటే ఫ్లాపులే ఎక్కువ వస్తుంటాయి. 100 శాతంలో కేవలం 10 శాతం సక్సెస్ రేటు ఉన్న ఇండస్ట్రీ సినీ పరిశ్రమ. అయినా సరే ఒక ప్యాషన్, కలలతో భారీ బడ్జెట్ పెట్టి మరీ సినిమాలు చేస్తుంటారు. అలా అప్పట్లోనే భారీగా ఖర్చు పెట్టి పవన్ కళ్యాణ్, మహేష్ బాబు లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేశారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. 2010లో పవన్ కళ్యాణ్‌తో కొమురం పులి, మహేష్ బాబుతో ఖలేజా సినిలు నిర్మించారు రమేష్. అయితే ఈ రెండు చిత్రాలు డిజాస్టర్ కావడంతో అప్పటి నుంచి సినిమాలకి దూరమయ్యారు. అయితే తాజాగా ఆయన ఓ ప్రెస్ మీట్ నిర్వహించారు. 'విధి వంచనకి తలవంచని ధైర్యం' పేరుతో నిర్వహించి ఈ ప్రెస్ మీట్‌లో పవన్ కళ్యాణ్, మహేష్ బాబు సంచలన కామెంట్లు చేశారు రమేష్. "ఈ మధ్య శంకర్, రాజమౌళి సినిమాల ప్రొడక్షన్ కోసం మూడు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుంది. రీసెంట్‌గా 'పుష్ప 2' సినిమా కూడా మూడేళ్లు తీశారు. కానీ నేను నిర్మాణంలో ఉన్న రోజుల్లో మూడేళ్ళ సినిమా అనే టాపిక్‌యే లేదు. ఆరు నెలల నుంచి ఏడాది లోపే సినిమాలు పూర్తయ్యేవి. కానీ నా ఫేట్, బ్యాడ్ లక్ అంతే.. 'కొమురం పులి', 'ఖలేజా' సినిమాలకి మూడు ఏళ్లు టైం పట్టింది. మూడేళ్లకి మెయింటనెన్స్, ప్రొడక్షన్ ఖర్చు, ఆఫీసు ఖర్చు, జీతాలు ఇలా ఎన్ని ఉంటాయనేది ఒక ప్రొడ్యూసర్ కే తెలుస్తుంది. ఈ రెండు చిత్రాల వల్ల నాకు రూ.100 కోట్ల నష్టం వచ్చింది" అంటూ రమేష్ చెప్పారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,